సుమిత్ర ఉత్సాహంగా కిటికీ తలుపులు తెరిచింది.

ఆకాశంలో సందడి ఎక్కువయింది. కొత్త రంగులు పూసుకుంటూంది. తూర్పు దిక్కు ఎర్రటి పూల తోరణాలు కట్టి సూర్యుడికి స్వాగత మివ్వటానికి సిద్ధపడుతున్నది.

సూర్యుడు పెళ్ళి కొడుకులా షికారు బయలుదేరుతున్నాడు.

అప్పుడో కిరణం, అప్పుడో కిరణం మామిడి కొమ్మల మధ్య నించి తప్పించుకు వచ్చి మంచుతో తడిసిన పచ్చికకి గిలిగింతలు పెడుతున్నది.

ప్రభాతం అద్భుతంగా ఉంది.



నల దీపావళి
కథల పోటీలో
రెండవ బహుమతి
పొందినది



# కిటికీ

ఎస్. ఎస్. ఆర్. మూర్తి

సుమిత్ర విప్పారిన నేత్రాలతో చూస్తూంది.

"మరి వస్తా."

సుమిత్ర కళ్ళు అప్రయత్నంగా అటు వైపు తిరిగాయి. అతను కారులో కూర్చుని తలుపు వేసుకున్నాడు. ఆమె మేడ మీద నించి అతను వెళ్ళిపోవటం చూస్తూ నిలుచుంది.

కారు వెళ్ళిపోయింది

"సుమిత్రా! కాఫీకి రావేమే!!"

ఈ లోకం లోకి వచ్చింది సుమిత్ర

"వస్తున్నాను, పిన్నీ" అంటూ వెళ్ళి, గోడ వారగా కూర్చుని కాఫీ గ్లాసు అందుకుంది.

పక్కన ఆ మేడ ఎంత బాగుంది! ముందు రకరకాల క్రోటన్ మొక్కలు, గులాబీల్ని వాటిని తలదన్నే మందారాలు. వరండా స్తంభాన్ని ఆనుకుని ఒయ్యారంగా పైకి పాకుతున్న సంపెంగ తీగ, మరో పక్క మాలతీ లత. ముందు వరుసగా అశోక వృక్షాలు. అన్నీ కలిసి ఆ భవనాని కొక వింత అందాన్నిస్తున్నాయి.


ఎవరిదో ఆ మేడ?

ఎంతో భాగ్యవంతులయి ఉండాలి. ఆవిడ ఎప్పుడో తప్ప బయటకు రాదు. ఇంకా పిల్లా పాపా ఉన్నట్టు లేదు. పగలు అంత ఎక్కువ సందడి ఉండదు. రాత్రి పూట మెలకువ వచ్చి అప్రయత్నంగా అటు చూస్తే ఏదో పండగ జరుగుతున్నట్టు ఉంటుంది. మేడ మీద మంచి నవ్వులు, కలకలలు, కిలకిలలు. కింద క్రోటన్ మొక్కల గుస గుసలు, మామిడి కొమ్మల్లో దూరి కితకితలు పెట్టే పిల్ల గాలి, ప్రపంచం లోని ఆనందమంతా ఇక్కడే గూడు కట్టుకుందేమో అనిపిస్తుంది.

పగలు హిమంతో తడిసిన సూర్య కిరణాల వెలుగులో ముత్యంలా మెరిసిపోయిన ఆ భవనం రాత్రి అయ్యేసరికి చెట్ల చాటున, సిగ్గుతో ఒదిగిపోతున్న ముగ్ధ స్త్రీలా ఉంటుంది. నీడల్లో దాక్కుంటుంది.

సుమిత్ర గుండెలో గుబులు బయలుదేరింది. ఇంకా ఎదగని మనస్సులో ఏవో పిచ్చి పిచ్చి ఆలోచనలు.

తండ్రి తెచ్చే చాలీ చాలని జీతం. గొంగళిపురుగులా కుంచించుకు పోయిన జీవితం. ఏదో జాలి, దిగులు. మాసి చిరిగిన ఓణీ. సగంలో ఆగిపోయిన చదువు. ఎప్పుడో ఈ ఇంటిని వదిలి వెళ్ళాలనే తీయని కల... ఇవే తన స్థిరాస్తులు. ఎక్కడో హృదయపు మారుమూలల నుంచి ఆశల చప్పుడు వినిపి



నవ్వుతూనే ఉంటుంది. ఈ ఊబి లోంచి ఎప్పుడు, ఎలా బయట పడగలరో తెలియదు గాని, ఊరికే మనస్సు ఆరాట పడుతూ ఉంటుంది. క్రమ క్రమంగా ఆశలను చంపుకుని, జీవితంతో రాజీకి రావటం తెలియకుండానే అలవాటయింది.

ఈ ఊరికి బదిలీ అయి వచ్చిన మొదటి రోజు తలుపు తెరవగానే ఆ మేడ కొట్టవచ్చినట్లు కనపడి వచ్చింది. ఈ చిన్న పెంకుటింటికీ, ఆ మేడకీ ఎంత భేదం!

రాత్రి అయితే కిరసనాయిలు కొనలేక రెండో దీపం వెలిగించరు.

తండ్రి వరండాలో చాపేసుకుని పడుకుని భజగోవింద శ్లోకాలు నెమరు వేస్తూ ఉంటాడు. వంటింట్లో పని ఎంతకీ తెమలదు పిన్నికి.

పక్కన తోటంతా దీపాల వెలుతురే.

ఎవరున్నారో ఆ మేడలో?

ఆయనెవరో పెద్ద ఆఫీసరు కాబోలు. ఎంత పెద్ద కారో అది!

ఉదయం ఎనిమిది కాగానే వెళ్ళిపోతాడు. ఎప్పుడూ మల్లెపువ్వులాంటి తెల్లని బట్టలు, కళ్ళకి పెద్ద జోడు—స్వచ్ఛంగా, అందంగా నవ్వుతూ ఉంటాడు. ఇంత చిన్న వయస్సులో అంత పెద్ద ఉద్యోగం. ఆవిడ ఎంత అదృష్టవంతురాలో! ఎప్పుడో ఒకసారి తను కిటికీ లోంచి చూస్తుంటే తన వంక అదోలా చూసింది. ఆవిడ ముఖం ఎంత బాగుంది లక్ష్మీ కళతో!

"కాఫీ తాగకుండా ఏమిటే ఆలోచన?"

సుమిత్ర తేరుకుంది.

"ఏం లేదు, పిన్నీ!" అని తాగింది. "చల్లారి పోయిందా పిన్నీ" అంది.

"అర గంటనుంచి చూస్తున్నాను. ఎక్కడో ఉంది మనస్సు. ఇలా తే—వేడి చేసి పెడతాను."

"ఆ మేడ ఎవరిది, పిన్నీ?"

"ఏమో, ఈ ఊరు వచ్చి రెండు నెల లయింది. కాలు బయట పెడితేనా? గుడికైనా వెళ్ళి రావాలి."

"ఎవరో బాగా డబ్బున్న వాళ్ళు."

తల్లి కూతురు వంక చూసింది.

"ఒకసారి వాళ్ళింటికి వెళ్ళి వద్దామా?" అంది సుమిత్ర, ఆశలు గొంతులో నాట్యం చేస్తుండగా.

"ఎందుకు?"


"ఊరికే. ఆ మేడ చూడాలని ఉంది ఆ మొక్కలు, లక్ష్మీదేవిలా ఆవిడ—ఏమిటో..." చెప్పలేక ఆగింది.

"పి మొహం, మేడని చూడటం ఏమిటే? ఎవరన్నా వింటే నవ్వుతారు."

'మనకెక్కడా అలాంటి మేడ




**వీటిని నిశ్చింతగా ఉపయోగించండి విద్యుచ్ఛక్తి ఖర్చులు తగ్గించుకోండి!**



ప్రతి వాటర్ హీటర్ కుండా స్పెన్సర్స్ ఆటోమాటిక్‌ను థెర్మోస్టాటువంటి రక్షణలతో అమరుస్తారు. ఎంత కావాలో అంత ఉష్ణోగ్రత పొందిన తరువాత విద్యుచ్ఛక్తి వెంటనే ఆగిపోతుంది. మీరు స్విచ్ ఆఫ్ చేయడం మరిచిపోయినా ఎక్కువగా వేడెక్కిపోతుందనే భయముండదు. వృథాగా విద్యుచ్ఛక్తి ఖర్చైపోదుకూడా!

స్టోరేజీ హీటర్‌లోని వెంట్ పైపు అవసరపు శక్తిని నిరపాయకరంగా వదలిపెట్టును.

విద్యుద్వినియోగము? అత్యల్పము. ఎందుకంటే స్పెన్సర్స్ వాటర్ హీటర్లు అతి శీఘ్రంగా ఉష్ణమును ప్రసరింపజేస్తాయి.

మీ ఇష్టమైన దానిని ఎంచుకోండి. స్పెన్సర్స్ ఇన్‌స్టాంటు వాటర్ హీటర్లు (3 లిటర్లు) లేక స్టోరేజీ వాటర్ హీటర్లు (25 లిటర్లు మరియు 35 లిటర్లు)

ఇవి అన్నీ ఇండియాలో ఎక్కడైనా సరే స్పెన్సర్స్‌వారి విశిష్టసేవా సౌకర్యముతో కూడి ఉంటాయి.

**Spencer's**

with service our way of life since 1865

ఈ రోజే మీ డీలరుని సంప్రదించండి లేదా వివరములకు మాకు వ్రాయండి:

**స్పెన్సర్స్ & కో లిమిటెడ్**

153, మౌంటురోడ్డు, మద్రాసు-600002 • స్పెన్సర్ బిల్డింగ్, ఫాక్లెట్ రోడ్డు, బొంబాయి-400036

70, డైమండ్ హార్బర్ రోడ్డు, కలకత్తా-700023 • 19-A అలీపూర్ రోడ్డు, న్యూ ఢిల్లీ-110006

OBM 3170HG

ఉంటే, ముందు చక్కని తోట వేసి స్వయంగా మనమే నీళ్ళు పొయ్యవచ్చు. ఎంతో అందంగా చూసుకోవచ్చు. కదూ, సిస్సీ?" అంది కోటి ఆశలు మాటల్లో ధ్వనిస్తుండగా.

"సరేలే. అంత అదృష్టంకూడానా? నీ పెళ్ళి చేయటమే ఎట్లాగా అని సతమత మౌతున్నాం" అంది, సుమిత్ర ముంగురులు సవరిస్తూ.

"పో, సిస్సీ!"

సుమిత్ర లేచిపోయింది.

ఆవిడ కళ్ళు తుడుచుకుంది....


సుమిత్ర ఓణీ పైట నిండుగా కప్పుకుని వీధి గేటు తీసింది.

ఏదో భయంతో గుండె దడదడ లాడుతున్నది. ధైర్యం చేసి లోపలికి అడుగు పెట్టింది.

క్రోటన్ మొక్కలు తల లూపుతూ రమ్మని పిలుస్తున్నాయి. ఈ అపరిచిత రాలైన స్త్రీని చూసి తెల్లబోయింది గులాబీ. సుమిత్ర లోపలికి నడిచింది.

ఎవరూ లేరు.

సుమిత్ర మనస్సు జలదరించింది. వాతావరణం కొత్తగా ఉంది. చిరు



చెమటలు కమ్ముతున్నాయి. హాలు దాటాక లోపల మరో పెద్ద గది.

"ఎవరు కావాలి?"

పని మనిషి కాబోలు అడిగింది ఆశ్చర్యంగా చూస్తూ.

"అమ్మగారు లేరా?"

"పైన ఉన్నారు" అంది, మెట్ల వైపు దారి చూపుతూ. సుమిత్ర మౌనంగా పైకి వెళ్ళింది.

పైన హాలు. ముందు రెండు విశాల మైన గదులు. చిన్న బాల్కనీ.

గదిలో అడుగు పెట్టింది.

అందమైన తివాసీ పరిచి ఉంది.

నడుమ నల్ల చెక్కతో చేయబడిన మంచం, సమీపంలో అద్దం, అలంకరణ సామానులు ఉన్నాయి.

పక్కగా సోఫా, దాని ముందు టీపాయ్.

సోఫా ముందు చిందర వందరగా పడిన ఖాళీ సీసాలు. సగం నోరు తెరిచి వింతగా చూస్తున్నది సిగరెట్ పెట్టె. పూర్తి యౌవనాన్ని పీల్చి వెయ్యగా, నుసి అయి కుమిలిపోతున్నది ఆరిపోయిన సిగరెట్ పీక.

సుమిత్ర కీ వాతావరణం కొత్తగా, ఏమిటోగా ఉంది. గుండెలో ఏదో భయం. లోపలి నించి ఎవరో 'వెళ్ళిపో, వెళ్ళిపో' అని అరుస్తున్నారు. ఏదో బలహీనత కాళ్ళకు బంధాలు వేస్తున్నది. కదల్లేక, ముందుకు నడవలేక నిలబడింది.

"ఎవరు?"

సుమిత్ర తల ఎత్తి చూసింది.

"నే. . . ను!"

సుమిత్ర కంఠం వణికింది.

డన్‌లప్ పరుపు మీద పడుకున్న ఆమె లేచి దోమతెర తొలగించి చూసింది.

"ఎవరు?"

"నే...ను. సుమిత్రని. ఈ పక్క ఇల్లే మాది."

ఆమె ఒక్క నిమిషం తదేకంగా సుమిత్ర ముఖంలోకి చూసింది.

"ఏమి టిలా వచ్చావు?"

"ఏం లేదు. మిమ్మల్ని చూద్దామని."

"నన్నా!"

ఆవిడ ఆశ్చర్యంతో విరగబడి నవ్వింది.

"ఈ ఇల్లు, ఈ తోట, మీరు ఎంతో బాగున్నారు."

సుమిత్రకి మాటలు రావటం లేదు.

ఆవిడ తేరుకుని 'ఏమిటే, పిచ్చి పిల్ల' అన్నట్లు చూసింది.

"రోజూ కిటికీలో నించి మిమ్మల్ని చూస్తుంటాను. ఈవేళ వచ్చాను. మిమ్మల్ని చూస్తుంటే ఏదో ఆత్మీయత కలుగుతూంది."

"పక్క పెంకుటిల్లా? అదెప్పుడూ ఖాళీగానే ఉంటుందే! మీరు ఉన్నారా?"

సుమిత్ర ముఖంలో దైన్యం ప్రవేశించి, మరింత ఆకర్షణీయం అయింది.

"కొత్తగా వచ్చారా?"

"ఊం. మా నాన్నగారికి ఇక్కడికి బదిలీ అయింది."

"ఏం చేస్తుంటారు?"

"స్కూల్లో మాస్టారు."

"పంతులుగారి అమ్మాయి వన్న మాట" అంది ఆవిడ ముందుకు వంగి.

ఆవిడ చాలా ఖరీదైన షిఫాన్ సిల్కు చీర కట్టుకుంది.

రాత్రి పెట్టుకున్న పూలు నలిగి పోయాయి. కళ్ళ కింది కాటుక చెదిరింది.

ఆవిడ చనువుగా మాట్లాడటంతో సుమిత్రకి ధైర్యం వచ్చింది.

"మీ నాన్నగారి పేరు?" అంది ఆవిడ.

"జానకిరామయ్యగారు. అసలు మాది ఒంగోలు దగ్గిర పల్లెటూరు. అక్కడ చిన్న ఇల్లు ఉండేది. నాన్నగారికి నీళ్ళు పడక అమ్మేసి వచ్చాం. తరవాత నాన్నగారికి ఉద్యోగం దొరికింది. ఈ ఊరు బదిలీ అయింది. ఈ ఊరు బాగుంటుందండీ " అంది ఉత్సాహం ఉరకలు వేస్తున్న గొంతుతో.

ఆమె వింటున్నట్లు లేదు.

ఎదురుగా అద్దంలో తన ప్రతిబింబాన్ని చూసుకుంటూంది. నిద్ర లేమి వల్ల ముఖం మలినమైంది.

సుమిత్ర చెప్పుకుపోతూంది.

"హలో, డార్లింగ్! మీట్ మై ఫ్రెండ్" అని తటాలున ఆగి పోయాడతను.

సుమిత్ర మాట్లాడుతున్న దల్లా ఆపేసి, సిగ్గుపడుతూ లేచి నిలుచుంది. పైట నిండుగా కప్పుకుంది.

"హూ ఈజ్ దిస్ ప్రెటీ గరల్?" అన్నాడతను సుమిత్రని గుచ్చి గుచ్చి చూస్తూ.

ముచ్చట గొలుపు మగువ ముంగురులకు కారణము

# కేశవర్ధిని

నల్లని మృదువైన ముంగురులు నెరజాణ అందము చిందచేయును. మీ కేశములు రాలిపోవునని భయపడవద్దు మీ ఇష్టప్రకారము కేశవర్ధిని కొబ్బరి నూనెతోకాని మంచినూనెతోకాని కలిపి ఉపయోగించవచ్చును. చిన్నప్పటినుంచి కేశవర్ధిని ఉపయోగించుట మీ మంచి అలవాటుగ నెంచండి. మీ ప్రేమికులకుగాని, మీ భర్తకుగాని, కేశవర్ధిని ఉపయోగించుటవలన కలిగిన మహత్తరమైన మార్పును విశదపరచండి.






కేశవర్ధిని ప్రాడక్ట్సు మద్రాసు

KP-1004-TE

కన్నెల కలల పంట
కేశవర్ధిని మీయింట
ఆనాడు, ఈనాడు, ఏనాడు
కేశపోషణ దారులు

"ఎవరో, ఇప్పుడే వచ్చింది" అంది ఆవిడ నిర్లిప్తంగా.

"ఏం అమ్మాయివి, పాపా, నువ్వు?" అన్నా డతను ముందుకు వంగుతూ.

సుమిత్ర పెదవులు వణికాయి. మనస్సు జలదరించింది. తన అంచనా లన్నీ తారుమారు కాగా, నోట మాట రాక అయోమయంలో పడింది.

"మాటలు రాని ముద్దబంతివా?"

సుమిత్ర మనస్సులో పోటు మొదలైంది. ఇంతకు ముందు ఎవరూ తన నిలా పలకరించలేదు. ఏమి టితను? తను ఊహించిన మంచి ఏమైంది ఇతనిలో? అసలు ఇక్కడి కెందుకు వచ్చినట్లు? ఎలా పోవటం?

"ఏమి టీ పిల్ల? మాట్లాడ దేం?" అన్నా డతను, విలాసంగా సిగరెట్ పొగ వదులుతూ.

సుమిత్ర ఉక్కిరి బిక్కిరయింది.

"నీ ముందు మూగ పిల్లగా ఉండటమే మంచి దనుకుందేమో?" అంది ఆవిడ.

"వండర్ ఫుల్. మూగతనంలో అంద ముంది. ముద్దబంతి మాట్లాడుతుందా? నవ్వించి కవ్విస్తుంది. కవ్వించి నవ్విస్తుంది. కదూ మై స్వీట్" అన్నా డతను, బుగ్గ మీద చిటికె వేస్తూ.

సుమిత్రకి పాము కాటు తిన్నట్టు అయింది. మనస్సు భగ్గుమంది.

అతని మంచి మనస్సు గురించి వేసుకున్న ఊహా చిత్రం కాలి బూడిదయింది.

అవమానంతో, రోషంతో, కోపంతో, దుఃఖంతో ఆమె ముఖం ఎర్రబడింది. కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

"శ్యామ్! ఆ అమ్మాయి నేమన్నా అంటే మర్యాద దక్కదు. సుమిత్రా! లే. వెళ్ళమ్మా, మీ ఇంటికి వెళ్ళు" అంది కంపిస్తున్న గొంతుతో.

తనే లేచి సుమిత్రని సాదిని పట్టుకుని ఇంటి నించి పంపించింది.

సుమిత్ర పరుగు లాంటి నడకతో వచ్చి మంచం మీద వాలింది.

మనస్సులో జోరున వర్షం కురుస్తున్నది.

ఓ మూలగా సరిగా అర్థం కాని మౌనం ఆలోచిస్తున్నది. అవమానానికి, ఆనందానికి సరిహద్దు అర్థం కాక నిల్చిపోయింది. కాని, ఏదో జరగబోగా తప్పించుకున్నా నన్న తృప్తి, పునరావృత్తమౌతున్న అనుభవం, అవమానం భరించలేని దుఃఖం అన్నీ కలిసి కన్నీరు కట్టలు తెంచుకుంది. మనస్సు ముక్కలు ముక్కలుగా పగిలింది.

యుగ యుగాల స్త్రీత్వం దీనంగా తన మీద తనే జాలి పడుతూంటే ఒక్క ఉదుటున లేచి కిటికీ తలుపులు మూసింది కసిగా!

• • •

"సుమిత్రా!"

మరునాడు మధ్యాహ్నం సుమిత్ర ఒంటరిగా పడుకుంది. ఆ రోజు ఉదయం నుంచి కిటికీ తలుపులు తెరవలేదు. మనస్సు బరువెక్కి పోయింది.

"సుమిత్రా!"

సుమిత్ర హాల్లోకి వచ్చింది.

ఆమె!

"సుమిత్రా! ఎవరూ లేరా?"

"లేరు. నాన్న స్కూలుకి వెళ్ళారు. పిన్ని గుడికి వెళ్ళింది."

"సుమిత్రా! నిజం చెప్పు. నిన్న మా ఇంటి కెందుకు వచ్చావు?" ఆమె మాటల్లో ఆవేదన ధ్వనించింది.

నిన్న జరిగిన సంఘటనతో ఆమె కూడా బాధ పడినట్లుంది.

"ఊరికే. మిమ్మల్ని చూద్దామని."

సుమిత్ర గుండెలో దడ మొదలైంది.

"మళ్ళీ వస్తావా?"

సుమిత్ర బెదురుగా చూసింది.

"రానని ఒట్టు వెయ్యి."

"ఏమండీ!"

"అవునమ్మా, నీకు తెలీదు. నువ్వు తినే ముద్ద పేదదే కావచ్చు. నువ్వు కట్టుకున్న బట్ట ఖరీదయినది కాక పోవచ్చు. కాని, అది నీతివంతమైనది. పవిత్రమైనది. తిన్నా ఒంట బడుతుంది. ఇంక ఎప్పుడూ ఆ కిటికీ తలుపులు తెరవకు. ఆ ఆకర్షణ ఉచ్చు లాంటిది. నీకు తెలియకుండానే నీ మనస్సు దూకుతుంది. అంతే. నీ జీవితం బోర్లా పడుతుంది. నీ కెంత దెబ్బ తగులుతుందో ఇప్పుడు తెలియదు. ఆకర్షణ తాలూకు ఇంద్రజాలం అదృశ్య మయినాక నీకు తెలుస్తుంది. దానికి మందు లేదు. ఎవరూ నిన్ను ఓదార్చరు. నీ కన్నీరు ఎవర్నీ కరిగించదు. నీ జీవితాన్ని నలిపివేసి చిత్తు కాగితాల బుట్టలో పడేస్తారు. ఏమవుతావో, ఎక్కడికి కొట్టుకు పోతావో తెలీదు. నీ బతుకు తెగిన గాలిపటమై ఏ ముళ్ళ కంపకో చిక్కుకుని చిరిగిపోతుంది. ఆ కిటికీ తలుపులు తీయకేం!"

ఆమె సుమిత్ర పక్కన కూర్చుంది. ఆమె చేతి వేళ్ళు మృదువుగా సుమిత్ర ముంగురులను సవరిస్తున్నాయి.






"జిన్న జరిగింది మరిచిపో. హాయిగా, ఆనందంగా, ఆరోగ్యంగా, నూరేళ్ళు బతుకు. నన్ను క్షమించు. ఏం, క్షమిస్తావా?" అంది ఆమె ఆవేదనగా.

సుమిత్ర కంఠంలుట్టటం లేదు.

"క్ష ... మా?"

ఆమె సుమిత్రని హృదయానికి హత్తుకుంది.

"అవును, తల్లీ! నా ముందు ఇంత అనుమానం నీకు జరిగింది. అదృష్టవశాత్తు వారించ గలిగాను. అందుకు..."

ఆమె పెదవులు సుమిత్ర ఫాలభాగాన్ని స్పృశించినాయి.

సుమిత్ర హృదయం కల్లోలమైంది.

"ఏమిటండీ?" అంది అర్థం కాని ఆవేదనతో.

"ఏం లేదు. నన్నెప్పుడైనా తలుచుకో. నే నిక్కణ్ణించి వెళ్ళిపోతున్నాను. మరి వస్తాను."

ఆమె లేచింది. ఆప్యాయంగా సుమిత్ర తల మీద చెయ్యి పెట్టి కళ్ళు మూసు [illegible] మనసు బరువెక్కింది. [illegible]ండి. పిన్ని వస్తుంది. గుడికి [illegible] అంది సుమిత్ర.

"పిన్ని అంటున్నావు, మీ అమ్మ లేదా?"

సుమిత్ర ముఖంలో దైన్యం గూడు కట్టుకుంది.


"లేదు. నా చిన్నప్పుడే చనిపోయింది. కాని, మా పిన్ని నన్ను కన్న కూతురికన్నా ఎక్కువగా చూస్తుంది."

"అదృష్టవంతురాలివి. అయితే, మీ మరి వస్తాను" అంటూ లేచి వెళ్ళి పోయింది. అమ్మ చనిపోయింది. చనిపోయింది. అంతే. పోయింది.

సుమిత్రకి అర్థం కాక ఆమె వెళ్ళిన వైపే చూస్తూ ఉండిపోయింది! ✻

Challenge
MANUFACTURING
ఛాలెంజ్





ఉక్కు ట్యూబ్యులర్
ఫోల్డింగ్ ఫర్నిచర్

నాణ్యతను సరిపోల్చి చూడండి. తరువాత వెలను సరిపోల్చండి! రెండు విధాలా ఛాలెంజ్ ఏ ఇతర రకములకంటె ఉత్తమమైనవిగా నిరూపింపబడతాయి. ముఖ్యముగా అందమునకు బలిష్ఠతకు డిజైను కావింపబడినవి. అన్ని విడిభాగాలు తుప్పుపట్టక ఉండుటకు రసాయనిక చర్యకు గురి కావింపబడినవి. విస్తృతశ్రేణిలో డిజైనులు రంగులు లభిస్తాయి.

ఇచ్చట లభిస్తాయి:
రామ్‌మోహన్
ఇండస్ట్రీస్
హైదరాబాదు, విజయవాడ,
విశాఖపట్టణము

3574 TG